Sakshi

Dt 16/12/15

# ప్రధాన కూడళ్లలో మెట్రో పనులు వేగవంతం

## సీఎస్ రాజీవ్ శర్మ ఆదేశం



మెట్రో పనులపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎస్ రాజీవ్‌శర్మ

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో ప్రధాన కూడళ్ల వద్ద మెట్రో నిర్మాణం పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీని ఆదేశించారు. ప్రధానంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ముషీరాబాద్, అమీర్‌పేట్ క్రాస్‌రోడ్స్, యూసుఫ్‌గూడా ఎక్స్‌రోడ్స్,నాంపల్లి స్టేషన్ ప్రాంతాల్లో తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. మంగళవారం మెట్రో పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ప్రధాన రహదారులపై పనుల వేగవంతానికి మరో 66 ఆస్తుల సేకరణప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, పబ్లిక్‌గార్డెన్, బోయిగూడా వై జంక్షన్ ప్రాంతాల్లో పనులు చేపట్టేందుకు వీలుగా విద్యుత్, మురుగు, మంచినీటి పైపులైన్లను తక్షణం వేరొక చోటకు మార్పు చేయాలని ఆదేశించారు. కాగా మొత్తం మూడు కారిడార్లలో 72 కి.మీ మెట్రో మార్గానికి గాను ప్రస్తుతానికి 53 కి.మీ మార్గంలో మెట్రో పునాదులు, 50 కి.మీ మార్గంలో పిల్లర్ల ఏర్పాటు పనులు పూర్తయ్యాయని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వివరించారు. ఆలుగడ్డబావి,చిలకలగూడా, ఒలిఫెంటా, బేగంపేట్, మలక్‌పేట్ ప్రాంతాల్లో రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాహుల్‌బొజ్జా, రఘునందన్‌రావు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.